# ఆడపెళ్ళా! మీకు జోహార్లు

కాకాని కమల

ఆకాశం బాగా ముసురుపట్టి సన్నగా వానతుంపర మొదలయ్యింది

రాత్రి

సమయం అట్టే కాలేదు ఏడే

కాని చలికాలం కావటంతో ప్రొద్దు గ్రుంకక ముందే చీకట్లు దట్టంగా ముసురుకున్నాయి దానికితోడు వాన మొదలు

చల్లటి ఈదర గాలితో పాటు సన్నగా వానజల్లు మొదలయింది

నున్నటి తార్రోడ్డు మీద మెత్తగా జారిపోతోంది లేత ఆకుపచ్చ రంగు ఫియెట్‌కారు

అద్దం మీద పడుతున్న చినుకుల్ని వైపర్సు ఎప్పటి. కప్పుడు నీట్‌గా తుడుస్తున్నాయి

దూరంగా ఎర్రగడ్డ హాస్పిటల్ బోర్డు అక్షరాలు ఎర్రటి లైటు కాంతిలో మెరుస్తున్నాయి

కారు అద్దం లోంచి చీకటి వెలుపల్ని చూస్తూ నిశ్శబ్దంగా డ్రైవ్ చేస్తున్నాడు సురేష్

ఇది వరకు అతను చాలా అల్లరిగా వుండేవాడు చాలా ఆనందంగా లైఫ్‌ని ఎంజాయ్ చేసేవాడు

కాని ఈ మధ్య అతని మనసు చాలా స్తబ్దుగా అయిపోయింది

సరి అయిన ఉద్యోగావకాశలు లేక కొంత కాలం క్రితం ఒక చిన్న వ్యాపారం ప్రారంభించాడు

కాని అతని రోజులు బాగాలేవు

ఏదీ కల్సిరావటం లేదు బంగారం ముట్టుకున్నా మట్టి అయిపోతోంది

వ్యాపారంలో లాభం మాట అటుంచి అసలుకే మోసం వచ్చేటట్లు నడుస్తోంది

దాంతో రోజు రోజుకి మనసుని ఆనందం దూరం అయి పోతూంది అశాంతే మిగులుతోంది అప్రయత్నంగా కీచు మని శబ్దం చేస్తు కారు షడన్ బ్రేక్‌తో ఆగిపోయింది

చప్పున ఆలోచన్ల నుంచి తేరుకున్నాడు సురేష్

అన్య మనస్కంగా వుండి అతను గమనించలేదు

వానలో తడుస్తూ ఎవరో ఒక యువతి చెట్టుకింద బస్సు స్టాప్‌లో నిల్చుని వుంది

గబగబా రోడ్డుకి అడ్డంగా వచ్చి కారు ఆపమన్నట్లు చెయ్యి వూపింది

ఆలోచన్లలో పడి ఆమెని గమనించనందుకు మనస్సులో నే తనని తాను నొచ్చుకున్నాడు సురేష్

కారు హంసలా మెల్లగా వచ్చి ఆమెని సమీపించింది

లైట్ల వెలుగులో ఆమెని పరిశీలనగా చూశాడు

తెల్లగా కాస్త బొద్దుగా వుంది లేత గులాబి రంగు ఫుల్ వాయిల్ చీర అలాంటిదే చోళీ ధరించింది ఒంకీలు తిరిగి కాస్త కురచగా వున్నా జత్తుని రెండు జడలు అల్లుకుంది చెవులకి నల్లటి క్రిస్టల్స్, చేతులూ మెడా బోసిగా వున్నాయి ఈ కాలం అమ్మాయిల్లా నిరాడంబరంగా వున్నా స్వీట్ అండ్ సింపుల్ గ వుంది అనుకున్నాడు

అంతలోనే జుయ్ మంటూ గాలి బలంగా విసిరింది దాంతో పాటే వానజల్లు పెద్ద దయ్యింది

"ప్లీజ్ నేను ఆమె భిడియంగా ఏదో చెప్పబోయింది


సురేష్ చప్పున ఫ్రెంట్ డోర్ తెరిచి పట్టుకున్నాడు


"ముందు మీరు కారెక్కండి తడిసి పోతున్నారు అన్నాడు


ఆ అవకాశం కోసమే ఎదురు చూస్తున్న ఆమె చప్పున కారులో కూర్చుని తలుపు మూసింది నెమ్మదిగా స్టార్టయి కారు క్రమంగా వేగాన్ని పుంజుకుంది

అంతవరకు చికాకుగా వున్న అతని మనసు చక్కటి అమ్మాయి కారు ఎక్కటంతో ఉల్లాసాన్ని పుంజుకుంది

"చెప్పండి ఎక్కడి కెళ్ళాలి?" అన్నాడు కులాసాగా ఆమెకేసి చూస్తూ






"మీకేం ఇబ్బంది లేదు కదా?

"నో నాటటాల్

తియ్యగా నవ్వాడు.

ఆమె నెమ్మదిగా చెప్పింది

"మా ఫ్రెండ్ ఒకామెకి మెంటల్ ఎపెక్సు ఇచ్చింది ఎర్రగడ్డ హాస్పటల్‌లో చేర్పించారు చూద్దామని వచ్చాను నే వెళ్ళేసరికి డాక్టర్లు పరీక్షలు చేస్తున్నారు దాంతో నాకు అనుకోకుండా ఆలస్యం అయిపోయింది చీకటి! వాన! బస్సులు వచ్చేటట్లు లేవు తప్పనిసరై మీకు ట్రబులిచ్చాను"

"ఫరవాలేదు లెండి చిన్నగా నవ్వాడు

ఇంతకీ మీరు ఎక్కడికి వెళ్ళాలి?

"సికింద్రాబాదు వెళ్ళాలండీ

"నో ప్రాబ్లమ్ నేనూ అటే వెళుతున్నా లెండి అడ్రస్ చెప్పండి మిమ్మల్ని డ్రాప్ చేస్తాను"

సెంటర్‌లో దింపెయ్యండి అక్కడికి మా ఇల్లు చాలా దగ్గర డి జి రావ్ పోలీస్ సూపరెండెంటుగారు మా డేడీ! ఆయన వూళ్ళో లేదు లేకపోతే కారు పంపించేవారు నా పేరు సంధ్య

అంతే!

ఆమె నోటి వాక్యం పూర్తి కానేలేదు

పక్కలో బాంబు పేలినట్లు వులిక్కి పడబోయి అంతలో నే తమాయించుకున్నాడు సురేష్

మర్యాదతో ఆమెకి కాస్త దూరంగా జరిగి సర్దుకుని కూర్చున్నాడు

ఓ! వెరిగ్లాడ్ టు మీట్ యు నా పేరు సురేష్ కుమార్ బిజినెస్ చేస్తున్నాను

నైస్ టు సే యూ. సంధ్య సన్నగా నవ్వింది

ఆ తరువాత ఇద్దరి మధ్య ఎక్కువగా సంభాషణ సాగలేదు అతను మళ్ళీ ఆలోచన్లలో పడిపొయ్యాడు

అంతవరకు కొంచెం స్లోగా నడుస్తున్న కారు క్షణంలో వేగాన్ని పుంజుకుంది

వర్షం జల్లుగా కురుస్తూనే వుంది

పావు గంటలో కారు సికింద్రాబాద్ స్టేషన్ ప్రక్క

# ఆడాళ్ళూ! మీకు జోహార్లు

నుంచి టర్న్ అయి డి జి రావ్ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్‌గారి విశాలమైన భవంతి ముందు ఆగింది

సంధ్య వదనం ప్రఫుల్లం అయ్యింది

బిల్డింగ్ ముందు పోలీస్ ఆఫీసర్‌గారి నేమ్ బోర్డ్ లైటు కాంతిలో మెరుస్తూంది

చప్పున డోర్ తెరుచుకుని కారు దిగింది

థాంక్సండి మీరు సమయానికి లిఫ్ట్ ఇవ్వకపోతే ఈ వర్షంలో నేను ఎంతో ఇబ్బంది పడి వుండేదాన్ని మీ మేలు మర్చిపోలేను ఎప్పుడైనా అవకాశం వస్తే తిరిగి మీ ఋణం తీర్చుకుందుకు ప్రయత్నిస్తాను మళ్ళీ ఒకసారి కృతజ్ఞతలు చెప్పి వడి వడిగా వెళ్ళబోయింది

అతను కాస్త ఇబ్బందిగా ఆమె మొఖంలోకి చూసి మేడమ్ అన్నాడు రిక్వెస్ట్ చేస్తున్నట్లు

ఆమెకి ఆశ్చర్యం అనిపించింది

ఆగి వెనక్కి తిరిగి 'ఏమిటి? అన్నట్లు అతని మొహంలోకి చూసింది

చూడండి ఎప్పుడైనా అవకాశం వస్తే నాకు సహాయం చేస్తానన్నారుకదా?

అవును

'ఇలా అడుగుతున్నందుకు ఏమి అనుకోకండి ప్లీజ్ మీకు అభ్యంతరం లేకపోతే ఇప్పుడే మీరు నా కొక సహాయం చెయ్యగలరా? ఇఫియు డోంట్ మైండ్

తాజా వార్తలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక
చదవండి.

ఏమిటి!?

సురేష్ తప్పు చేస్తున్న వాడిలా చప్పున తల వంచుకుని చెప్పలేక చెప్పాడు

ఆ మధ్య నే నొక చిన్న రోడ్డు ఆక్సిడెంట్ కేస్‌లో ఇరుక్కున్నాను నిజానికి అందులో నా తప్పేమీ లేదు కాని కోర్టుల చుట్టూ తిరగలేక ఛస్తున్నాను దయచేసి మీకు అభ్యంతరం లేకపోతే మీ నాన్నగారికి చెప్పి నాపై మోపబడిన ఆ కేసు మాఫ్ చేయించగలరా? ప్లీజు నా ప "

సంధ్య చప్పున తల దించుకుంది క్షణంలో మబ్బు తెర కమ్మినట్లు నీలి నీడలు ఆమె వదనంలో చోటు చేసుకున్నాయి గిల్టీగా తనకి తాను చెప్పుకుంటున్నట్లు అంది

సా రీ

!?'

నన్ను మన్నించండి డి జి రావు గారు మా నాన్నగారు కాదు ఈ బిల్డింగ్ మా ఇల్లు కాదు ఆర్నెల్లుగా ఎర్రగడ్డ హాస్పటల్‌లో వున్నది మా అమ్మ మా నాన్నగారు చనిపోయారు మేం పేదవాళ్ళం నా దగ్గర డబ్బు లేకపోయినా, చాలా రాత్రి అయినా నేను ఇలాగే ఎవరి దగ్గరైనా కార్లో "లిఫ్ట్ తీసుకుంటాను కేవలం నా రక్షణ కోసం డి జి రావ్ మా నాన్నగారని చెప్పాను అంతే ఈ బిల్డింగ్ వెనకాల సందులో మా ఇల్లు

ఆ..!?

అతడు దిగ్భ్రాంతుడయి పొయ్యాడు

ఆశ్చర్యంతో కొద్ది సేపు అస్థిమితం అయి ఆ తరువాత తేరుకుని తల ఎత్తాడు

అప్పటికే ఆమె వేగంగా పరుగులాంటి నడకతో డి జి రావ్ బిల్డింగ్ పక్క సందులోకి మాయం అయ్యింది!

అంతే!

అప్రయత్నంగా అతని చెయ్యి గుండెల మీదకి వెళ్ళింది

స్థంభీ భూతుడవుతూ అమ్మో! ఆడది! అనుకున్నాడు! □